विभागीय ॥ अनुभाग
राजभाषा खण्ड
डा. स. ........
तारीख........

रजिस्ट्री सं. डी- २२१
Registered No. D-221
రిజిస్ట్రీ సంఖ్య డి - 221

[Price : Rs. 43-00 *Paise*
మూల్యము : రూ. 43-00 పైసలు

# भारत का राजपत्र
# The Gazette of India
# భారత రాజపత్రము

असाधारण
**EXTRAORDINARY**
అసాధారణ

भाग XVI अनुभाग 1
**Part XVI Section 1**
భాగము XVI అనుభాగము 1

पाधिकार से पकाशित
**PUBLISHED BY AUTHORITY**
ప్రాధికారము ద్వారా ప్రచురింపబడినది

| | | | | |
|---|---|---|---|---|
| सं. २ | नई दिल्ली | बुदवार | १३ आक्टोबर, २००४ / ३० बाद्रपद | संण्ड, १३ |
| No. 2 | New Delhi | Wednesday | 13th October, 2004/30 Bhadrapadh | Vol. 13 |
| సంఖ్య 2 | న్యూఢిల్లీ | బుధవారము | 13 అక్టోబర్ 2004 / 30 భాద్రపద | సంపుటము 13 |


## MINISTRY OF LAW AND JUSTICE

## LEGISLATIVE DEPARTMENT

**New Delhi, 29th June 2004/12 Ashada, 1926 Saka**

**New Delhi, 16th August, 2004/30 Adika Sravan 1926 Saka**

The Translations in Telugu of the following Acts namely :-

(1) The Central Reserve Police Force Act, 1949 (Act 66 of 1949); (2) The Civil Defence Act,1968 (Act 27 of 1968); (3) The Excise (Malt Liquors) Act, 1890 (Act 13 of 1890); (4) The Indian Independence Pakistan Courts (Pending Proceedings) Act, 1952 (Act 9 of 1952); (5) The National Commission for Minorities Act, 1992 (Act 19 of 1992); (6) The National Trust for Welfare of Persons with Autism, Cerebral Palsy, Mental Retardation and Multiple Disabilities Act, 1999 (Act 44 of 1999); (7) The Small Coins (Offences) Act, 1971 (Act 52 of 1971); (8) The Taxation Laws (Continuation and Validation of Recovery Proceedings) Act, 1964 (Act 11 of 1964) and (9) The Passport (Entry into India) Act, 1920.(Act 34 of 1920) are hereby published under the authority of the President and shall be deemed to be the Authoritative Texts thereof in Telugu under Clause (a) of Section 2 of the Authoritative Texts (Central Laws) Act, 1973 (Act 50 of 1973).

# శాసన మరియు న్యాయపాలన మంత్రిత్వశాఖ

## (శాసన నిర్మాణ విభాగము)

ఈ క్రింది చట్టములు, అనగా :-

(1) కేంద్ర రిజర్వు పోలీసు బల చట్టము, 1949 (1949 లోని 66వ చట్టము); (2) పౌర రక్షణ చట్టము, 1968 (1968 లోని 27వ చట్టము); (3) ఎక్సైజు (మాల్ట్ మద్యముల) చట్టము, 1890 (1890 లోని 13 వ చట్టము); (4) భారత స్వాతంత్ర్య - పాకిస్తాను న్యాయస్థానముల (పెండింగు ప్రొసీడింగుల) చట్టము, 1952 (1952 లోని 9వ చట్టము); (5) జాతీయ అల్ప సంఖ్యాక వర్గముల కమీషను చట్టము, 1992 (1992 లోని 19వ చట్టము); (6) ఆటిజమ్, సెరిబ్రల్ పాల్సి, బుద్ధి మాంద్యత మరియు బహు వికలాంగత కలిగిన వ్యక్తుల సంక్షేమ జాతీయ ట్రస్టు చట్టము, 1999 (1999 లోని 44వ చట్టము); (7) చిన్న నాణెముల (అపరాధముల) చట్టము, 1971 (1971 లోని 52వ చట్టము); (8) పన్ను విధింపు శాసనముల (వసూలు ప్రొసీడింగుల కొనసాగింపు మరియు శాసనమాన్యత) చట్టము, 1964 (1964 లోని 11వ చట్టము) మరియు (9) పాస్‌పోర్టు (భారతదేశములో ప్రవేశము) చట్టము, 1920 (1920 లోని 34వ చట్టము)ల యొక్క తెలుగు అనువాదములను రాష్ట్రపతి ప్రాధికారము క్రింద ఇందు మూలముగా ప్రచురించడమైనది. ఆ చట్టములకు గల ఈ అనువాదములను ప్రాధికృత పాఠముల (కేంద్ర శాసనముల) చట్టము, 1973 (1973 లోని 50వ చట్టము) యొక్క 2వ పరిచ్ఛేదములోని ఖండము (ఏ) క్రింద, ప్రాధికృత తెలుగు పాఠములైనట్లు భావించవలెను.

# జాతీయ అల్పసంఖ్యాక వర్గముల కమీషను చట్టము, 1992

## (1992 లోని 19వ చట్టము)

(1992 మే, 17)

జాతీయ అల్పసంఖ్యాక వర్గముల కమీషను ఏర్పాటు చేయుటకు మరియు అందుకు సంబంధించిన లేక దాని పరిణామిక విషయములను నిబంధించుటకైన చట్టము

భారత గణరాజ్యము యొక్క నలుబది మూడవ సంవత్సరములో పార్లమెంటుచే ఈ క్రింది విధముగా శాసనము చేయబడినది:-

### అధ్యాయము - I

### ప్రారంభిక

1· (1) ఈ చట్టమును జాతీయ అల్ప సంఖ్యాక వర్గముల కమీషను చట్టము, 1992 అని పేర్కొనవచ్చును. — సంగ్రహనామము, విస్తరణ మరియు ప్రారంభము·

(2) ఇది, జమ్మూ-కాశ్మీరు రాజ్యము మినహా, యావద్భారత దేశమునకు విస్తరించును·

(3) ఇది, కేంద్ర ప్రభుత్వము, అధిసూచన ద్వారా, రాజపత్రములో నియతము చేయునట్టి తేదీన అమలులోనికి వచ్చును·

2· ఈ చట్టములో, సందర్భమునుబట్టి అర్థము వేరుగా ఉన్ననే తప్ప,-- — నిర్వచనములు·

(ఎ) "కమీషను" అనగా 3వ పరిచ్ఛేదము క్రింద ఏర్పాటు చేయబడిన జాతీయ అల్ప సంఖ్యాక వర్గముల కమీషను అని అర్థము;

(బి) "సభ్యుడు" అనగా కమీషను యొక్క సభ్యుడు అని అర్థము మరియు ఇందు వైస్-ఛైర్‌పర్సన్ కూడ చేరియుండును·

(సి) ఈ చట్టపు ప్రయోజనముల నిమిత్తము 'అల్ప సంఖ్యాక వర్గము' అనగా కేంద్ర ప్రభుత్వముచే అట్లు అధిసూచించబడిన వర్గము అని అర్థము;

(డి) "నిర్ణీత" అనగా ఈ చట్టము క్రింద చేసిన నియమముల ద్వారా నిర్ణీతపరచిన అని అర్థము·

### అధ్యాయము - 2

### జాతీయ అల్ప సంఖ్యాక వర్గముల కమీషను

3· (1) ఈ చట్టము క్రింద ఒసగబడిన అధికారములను వినియోగించుటకు, అప్పగించబడిన కృత్యములను నిర్వర్తించుటకు జాతీయ అల్ప సంఖ్యాక వర్గముల కమీషను అనబడు ఒక నికాయమును కేంద్ర ప్రభుత్వము ఏర్పాటు చేయవలెను· — జాతీయ అల్ప సంఖ్యాక వర్గముల కమీషను ఏర్పాటు·

(2) ప్రముఖ, సమర్థ మరియు సత్యనిష్టగల వ్యక్తులలో నుండి కేంద్ర ప్రభుత్వముచే నామనిర్దేశము చేయబడిన ఛైర్‌పర్సన్, ఒక వైస్-ఛైర్‌పర్సన్ మరియు అయిదుగురు సభ్యులతో కమీషను కూడివుండవలెను:

అయితే, ఛైర్‌పర్సన్‌తో కలుపుకొని అయిదుగురు సభ్యులు అల్ప సంఖ్యాక వర్గముల వారైవుండవలెను.

ఛైర్‌పర్సన్ మరియు సభ్యుల పదవీ కాలావధి, సేవా షరతులు.

4. (1) ఛైర్‌పర్సన్ మరియు ప్రతి సభ్యుడు, పదవిని స్వీకరించిన తేదీ నుండి మూడు సంవత్సరముల కాలావధిపాటు పదవియందుండును.

(2) ఛైర్‌పర్సన్ లేక సభ్యుడు తన చేవ్రాలుతో కేంద్ర ప్రభుత్వమునకు లేఖ వ్రాయుట ద్వారా, ఛైర్‌పర్సన్ లేక సందర్భానుసారముగా సభ్యుని పదవికి ఎప్పుడైనను రాజీనామా చేయవచ్చును.

(3) కేంద్ర ప్రభుత్వము ఉపపరిచ్ఛేదము (2)లో పేర్కొనిన ఛైర్‌పర్సన్ లేక సభ్యుడు—

(ఎ) విముక్తి కాని దివాలాదారుడయినచో;

(బి) కేంద్ర ప్రభుత్వ అభిప్రాయములో నీతిబాహ్యతతో కూడిన అపరాధమునకు దోషస్థాపితుడై, కారాగారవాస శిక్షకు గురి అయినచో;

(సి) మతిస్థిమితము లేనివాడైయుండి, అట్లని సమర్థ న్యాయస్థానముచే ప్రఖ్యానించబడినచో;

(డి) వ్యవహరించుటకు నిరాకరించినచో లేక వ్యవహరించుటకు అశక్తుడైనచో;

(ఇ) గైరుహాజరగుటకు కమీషను నుండి అనుమతి పొందకుండా కమీషను యొక్క మూడు వరుస సమావేశములకు గైరుహాజరైనచో; లేక

(ఎఫ్) అట్టి ఛైర్‌పర్సన్ లేక సభ్యుని పదవిలో కొనసాగించుట వలన అల్ప సంఖ్యాక వర్గముల హితములకు లేక ప్రజాహితమునకు భంగము కలుగునని కేంద్ర ప్రభుత్వము అభిప్రాయపడినట్లుగా పదవిని దుర్వినియోగపరచినచో;

ఆ వ్యక్తిని ఛైర్‌పర్సన్ లేక సభ్యుడి పదవి నుండి తొలగించవచ్చును:

అయితే ఏ వ్యక్తిని గాని ఆ విషయమై విన్నవించుకొనుటకు అతనికి యుక్తమైన అవకాశమిచ్చిననే తప్ప ఈ ఖండము క్రింద తొలగించరాదు.

(4) ఉపపరిచ్ఛేదము (2) క్రింద లేక ఇతర విధముగా ఏర్పడిన ఖాళీని క్రొత్తగా నామనిర్దేశము చేయుట ద్వారా భర్తీ చేయవలెను.

(5) ఛైర్‌పర్సన్ మరియు సభ్యులకు చెల్లించవలసిన జీతములు, బత్తెములు మరియు వారి సేవలకు సంబంధించిన ఇతర నిబంధనలు, షరతులు నిర్ణీతపరచబడినట్లుగా ఉండవలెను.

5· (1) కేంద్ర ప్రభుత్వము, కమీషనుకు కార్యదర్శిని మరియు ఈ చట్టము క్రింద కమీషను కృత్యములను సమర్థవంతముగా నిర్వహించుటకు అవసరమగునట్టి ఇతర అధికారులను, ఉద్యోగులను సమకూర్చవలెను. కమీషను యొక్క అధికారులు, ఇతర ఉద్యోగులు.

(2) కమీషను ప్రయోజనముల కొరకు నియమించబడిన అధికారులకు మరియు ఇతర ఉద్యోగులకు చెల్లించవలసిన జీతములు, బత్తెములు మరియు వారి యొక్క సేవకు సంబంధించిన ఇతర నిబంధనలు, షరతులు నిర్ణీతపరచబడినట్లుగా ఉండవలెను.

6· ఛైర్‌పర్సన్ మరియు సభ్యులకు చెల్లించవలసిన జీతములను, బత్తెములను మరియు 5వ పరిచ్ఛేదములో పేర్కొనిన అధికారులకు, ఇతర ఉద్యోగులకు చెల్లించ వలసిన జీతములు, బత్తెములు మరియు పింఛనులతో సహా, పాలనా వ్యయములను 19వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (1)లో పేర్కొనిన గ్రాంట్ల నుండి చెల్లించవలెను. జీతములను మరియు భత్యములను గ్రాంట్లలో నుండి చెల్లించ వలసివుండుట.

7· కమీషను యొక్క ఏ చర్యగాని ప్రొసీడింగు గాని, ఆ కమీషనులో ఏదేని ఖాళీ ఉన్నదను లేక దాని ఏర్పాటులో ఏదేని లోపము ఉన్నదను కారణమున మాత్రమే వివాదాస్పదము కారాదు లేక శాసనమాన్యత కోల్పోరాదు. ఖాళీలు మొదలైన వాని వలన కమీషను ప్రొసీడింగులు శాసనమాన్యతను కోల్పోవకుండుట.

8· (1) అవసరమైనపుడెల్లనూ, ఛైర్‌పర్సన్ సబబని తలచునట్టి సమయమందు మరియు అట్టి స్థలములో కమీషను సమావేశము కావలెను. కమీషనుచే ప్రక్రియ క్రమబద్ధము చేయబడవలసి ఉండుట.

(2) కమీషను తన ప్రక్రియను తానే క్రమబద్ధము చేసుకొనవలెను.

(3) కమీషను యొక్క అన్ని ఉత్తరువులను మరియు నిర్ణయములను కార్యదర్శి లేక ఈ విషయమున కార్యదర్శిచే తగురీతిగా ప్రాధికారమీయబడిన కమీషను యొక్క ఎవరేని ఇతర అధికారి అధిప్రమాణీకరించవలెను.

## అధ్యాయము – 3

## కమీషను కృత్యములు

9· (1) కమీషను ఈ క్రింది అన్నీ లేక ఏవేని కృత్యములను నిర్వహించవలెను, అవేవనగా:- కమీషను కృత్యములు.

(ఎ) సంఘము మరియు రాజ్యముల క్రింద అల్పసంఖ్యాక వర్గముల వికాస ప్రగతిని నిర్ధారణ చేయుట;

(బి) సంవిధానములోను, పార్లమెంటు మరియు రాజ్య శాసనమండలులు అనుశాసించిన శాసనములలోను నిబంధించిన రక్షణల పనితీరును గమనించుట;

(సి) కేంద్ర ప్రభుత్వము లేక రాజ్య ప్రభుత్వములచే అల్పసంఖ్యాక వర్గముల హితములను పరిరక్షించుటకొరకు రక్షణలను కట్టుదిట్టముగా అమలు చేయుటకు సిఫారసులు చేయుట;

(డి) అల్పసంఖ్యాక వర్గముల హక్కులు, రక్షణలు హరింపబడుటకు సంబంధించిన నిర్దిష్ట ఫిర్యాదులను పరీక్షించుట; మరియు అట్టి విషయములను సముచిత ప్రాధికారులతో చేపట్టుట;

(ఇ) అల్పసంఖ్యాక వర్గములపై ఏదేని వివక్షణ నుండి ఏర్పడు సమస్యలను గురించి అధ్యయనములు చేపట్టునట్లు చేయుట మరియు వాటి తొలగింపుకు చర్యలు సిఫారసు చేయుట;

(ఎఫ్) అల్పసంఖ్యాక వర్గముల సాంఘిక, ఆర్థిక మరియు విద్యాభివృద్ధికి సంబంధించిన అంశములపై అధ్యయనము, పరిశోధన మరియు విశ్లేషణలను చేయుట;

(జి) ఏవేని అల్పసంఖ్యాక వర్గములకు సంబంధించి కేంద్ర ప్రభుత్వము గాని, రాజ్య ప్రభుత్వము గాని చేపట్టబోవు సముచితమైన చర్యలను సూచించుట;

(హెచ్) అల్పసంఖ్యాక వర్గములను గురించి ఏదేని విషయముపై మరియు ప్రత్యేకించి వారు ఎదుర్కొను చిక్కులపై నియతకాలికమైన లేక ప్రత్యేకమైన నివేదికలు కేంద్ర ప్రభుత్వమునకు పంపుట మరియు;

(ఐ) కేంద్ర ప్రభుత్వముచే కమీషనుకు నిర్దేశించబడు ఏదేని ఇతర విషయము.

(2) కేంద్ర ప్రభుత్వము, ఉపపరిచ్ఛేదము (1) యొక్క ఖండము (సి)లో నిర్దేశించబడిన సిఫారసులను కేంద్రమునకు సంబంధించిన సిఫారసులపై తీసికొనిన లేక తీసికొనుటకు ప్రతిపాదించిన చర్యను మరియు ఏవేని సిఫార్సులను అంగీకరించనిచో అందుకు గల కారణములను విశదీకరించుచు మెమోరాండము పార్లమెంటు ప్రతి సదనము సమక్షములో ఉంచబడునట్లు చూడవలెను.

(3) ఉపపరిచ్ఛేదము (1) యొక్క ఖండము (సి)లో పేర్కొనిన ఏదేని సిఫారసు లేక అందలి ఏదేని భాగమును అది రాజ్య ప్రభుత్వమునకు సంబంధించినదైనపుడు, అట్టి సిఫారసు లేక దాని భాగము యొక్క ప్రతిని అట్టి రాజ్య ప్రభుత్వమునకు కమీషను పంపవలెను. ఆ రాజ్య ప్రభుత్వము, రాజ్యమునకు సంబంధించిన సిఫారసులపై తీసికొనిన, లేక తీసుకొనుటకు ప్రతిపాదించిన చర్యను మరియు అట్టి సిఫారసు లేక సిఫారసు భాగము ఏదేని ఉన్నచో, దేనినైనను, అంగీకరించనందుకు గల కారణములను విశదీకరించుచు మెమోరాండముతోపాటు రాజ్య శాసనమండలి సమక్షములో ఉంచబడునట్లు చూడవలెను.

(4) కమీషను ఉపపరిచ్ఛేదము (1) యొక్క ఉపఖండములు (ఎ), (బి) మరియు (డి)లలో పేర్కొనిన కృత్యములలో వేటినైనను నిర్వర్తించునపుడు, ఒక దావాను విచారణ చేయునపుడు సివిలు న్యాయస్థానము కలిగియుండు అధికారము లన్నింటిని ప్రత్యేకించి ఈ క్రింది విషయములకు సంబంధించిన అధికారములు కలిగి ఉండును, అవేవనగా:—

(ఎ) భారతదేశములోని ఏ భాగము నుండి అయిననూ ఏ వ్యక్తినైనను సమనుచేసి, హాజరుపరచి అతనిచే ప్రమాణము చేయించి, పరీక్షించుట;

(బి) ఏదేని దస్తావేజును ప్రకటీకరించమనియు, దాఖలుపరచమనియు కోరుట;

(సి) అఫిడవిట్లపై సాక్ష్యమును స్వీకరించుట;

(డి) ఏదేని పబ్లికు రికార్డును లేక దాని నకలును ఏదేని న్యాయస్థానము నుండి లేక కార్యాలయము నుండి అభ్యర్థించుట;

(ఇ) సాక్షులను మరియు దస్తావేజులను పరీక్షించుటకై కమీషనును జారీ చేయుట;

(ఎఫ్) నిర్ణీతపరచదగునట్టి ఏదేని ఇతర విషయము.

## అధ్యాయము - 4

## ఆర్థిక విషయములు, లెక్కలు మరియు ఆడిటు

10. (1) కేంద్ర ప్రభుత్వము, ఈ విషయమై పార్లమెంటు శాసనము ద్వారా తగు వినియోజనము చేసిన తరువాత, ఈ చట్టపు ప్రయోజనముల కొరకు తాము సబబని తలచునట్టి డబ్బు మొత్తములను గ్రాంట్ల రూపములో కమీషనుకు చెల్లించవలెను. కేంద్ర ప్రభుత్వముచే గ్రాంట్లు.

(2) కమీషను ఈ చట్టము క్రింద కృత్యములను నిర్వర్తించుటకు తాను సబబని తలచునట్టి మొత్తములను ఖర్చుపెట్ట వచ్చును మరియు అట్టి పైకములను ఉపపరిచ్ఛేదము (1)లో పేర్కొనిన గ్రాంట్ల నుండి చెల్లించదగు వ్యయముగా పరిగణించబడవలెను.

11. (1) కమీషను, సరియైన లెక్కలను, మరియు వాటికి సంబంధించిన ఇతర రికార్డులను నిర్వహించవలెను మరియు భారత కంప్ట్రోలరు మరియు ఆడిటరు జనరలుతో సంప్రదించిన మీదట కేంద్ర ప్రభుత్వముచే నిర్ణీతపరచబడునట్టి ప్రరూపములో లెక్కల వార్షిక వివరణను తయారుచేయవలెను. లెక్కలు మరియు ఆడిటు.

(2) కంప్ట్రోలరు మరియు ఆడిటరు జనరలుచే తాము నిర్దిష్టపరచునట్టి అంతరావధులలో కమీషను లెక్కలు ఆడిటు చేయబడవలెను, మరియు అట్టి ఆడిటుకు సంబంధించి అయిన ఏదేని వ్యయమును కంప్ట్రోలరు మరియు ఆడిటరు జనరలుకు కమీషను, చెల్లించవలెను.

(3) ప్రభుత్వ లెక్కల ఆడిటుకు సంబంధించి సాధారణముగా కంప్ట్రోలరు మరియు ఆడిటరు జనరలు కలిగివుండు హక్కులు, విశేషాధికారములు మరియు ప్రాధికారములనే ఈ చట్టము క్రింద కమీషను లెక్కల ఆడిటుకు సంబంధించి కంప్ట్రోలరు మరియు ఆడిటరు జనరలు మరియు అతనిచే నియమింపబడిన ఏ వ్యక్తియైనను అట్టి ఆడిటుకు సంబంధించి హక్కు కలిగివుండవలెను. మరియు ప్రత్యేకించి

పుస్తకములు, లెక్కలు, సంబంధించిన ఓచర్లు, ఇతర దస్తావేజులు మరియు పత్రములను దాఖలు చేయవలసినదని అభ్యర్థించుటకును, కమీషను యొక్క ఏవేని కార్యాలయములను తనిఖీ చేయుటకును హక్కు కలిగివుండును.

వార్షిక నివేదిక.

12. కమీషను ప్రతి ఆర్థిక సంవత్సరము, గత ఆర్థిక సంవత్సరమునందలి తన కార్యకలాపముల గురించి పూర్తి వివరములతో నిర్ణీతపరచునట్టి రీతిలోనూ, అట్టి ప్రరూపములోను మరియు అట్టి సమయము లోపల వార్షిక నివేదికను తయారుచేసి దాని ప్రతినొకదానిని కేంద్ర ప్రభుత్వమునకు పంపవలెను.

వార్షిక నివేదిక మరియు ఆడిటు నివేదికను పార్లమెంటు సమక్షమున ఉంచుట.

13. కేంద్ర ప్రభుత్వము, వార్షిక నివేదికలో, కేంద్ర ప్రభుత్వమునకు సంబంధించినంతమేరకు సిఫారసులపై తీసికొనిన చర్య యొక్క మెమోరాండము మరియు అట్టి సిఫారసులలో ఏవేని ఉన్నచో, వేటినైనను, అంగీకరించనందుకు గల కారణములతో పాటు వార్షిక నివేదికను మరియు ఆడిటు నివేదికలు అందిన తరువాత వీలైనంత వెంటనే ఆడిటు నివేదికను పార్లమెంటు యొక్క ప్రతి సదనము సమక్షములో ఉంచబడునట్లు చూడవలెను.

## అధ్యాయము - 5

## వివిధములు

కమీషను యొక్క ఛైర్‌పర్సను, సభ్యులు మరియు సిబ్బంది పబ్లిక్ సేవకులుగా ఉండుట. 1860 లోని 45వ చట్టము.

14. కమీషను యొక్క ఛైర్‌పర్సను, సభ్యులు మరియు ఉద్యోగులు భారత శిక్షా స్మృతి యొక్క 21వ పరిచ్ఛేదపు అర్థములో పబ్లిక్ సేవకులుగా భావించబడవలెను.

నియమములు చేయుటకు అధికారము.

15. (1) కేంద్ర ప్రభుత్వము, ఈ చట్టపు నిబంధనలను నెరవేర్చుటకు, రాజపత్రములో అధిసూచన ద్వారా, నియమములు చేయవచ్చును.

(2) ప్రత్యేకించియు, పైన చెప్పిన అధికారము యొక్క వ్యాపకతకు భంగము లేకుండాను, అట్టి నియమములు ఈ క్రింది అన్ని లేక ఏవేని విషయముల కొరకు నిబంధించవచ్చును, అవేవనగా:-

(ఎ) 4వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (5) క్రింద ఛైర్‌పర్సను సభ్యులకు మరియు 5వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (2) క్రింద అధికారులకు, ఇతర ఉద్యోగులకు చెల్లించవలసిన జీతములు, బత్తెములు మరియు వారి సేవకు సంబంధించిన ఇతర నిబంధనలు షరతులు;

(బి) 9వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (4) యొక్క ఖండము (ఎఫ్) క్రింది ఏదేని ఇతర విషయము;

(సి) 11వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (1) క్రింద లెక్కల యొక్క వార్షిక వివరణ నిర్వహించబడవలసిన ప్రరూపము;

(డి) 12వ పరిచ్ఛేదము క్రింద వార్షిక నివేదిక ఏ ప్రరూపములో మరియు ఏ సమయములో తయారుచేయవలెను అనునవి;

(ఇ) నిర్ణీతపరచబడవలసిన లేక నిర్ణీతపరచదగు ఏదేని ఇతర విషయము.

(3) ఈ చట్టము క్రింద చేసిన ప్రతి నియమమును, అది చేయబడిన తరువాత, వీలైనంత త్వరలో, పార్లమెంటు అధివేశనములో నున్నచో, దాని ఉభయ సదనముల సమక్షమందును, మొత్తము ముప్పది దినముల కాలావధిపాటు ఉంచవలెను. ఈ కాలావధి ఒకే అధివేశనములో గాని, రెండు లేక అంతకంటె ఎక్కువ అనుక్రమ అధివేశనములలో గాని, చేరివుండవచ్చును. పైన తెలిపిన అధివేశనము లేక అనుక్రమ అధివేశనములకు అవ్యవహితముగా అనంతరము వచ్చు అధివేశనము ముగియుటకు ముందు, నియమములో ఏదేని మార్పు చేయుటకు ఉభయ సదనములు అంగీకరించినట్లయితే లేక నియమము చేయరాదని ఉభయ సదనములు అంగీకరించినట్లయితే అటు తరువాత నియమము అట్లు మార్పుచేసిన రూపములో మాత్రమే ప్రభావము కలిగివుండును లేక సందర్భానుసారము ప్రభావరహితమైయుండును. అయితే, అట్టి ఏదేని మార్పు లేక రద్దు ఆ నియమము క్రింద అంతకుపూర్వము చేసిన దేని శాసనమాన్యతకును భంగము కలిగించదు.

16. (1) ఈ చట్టపు నిబంధనలను అమలుచేయుటలో ఏదేని చిక్కు ఏర్పడినచో కేంద్ర ప్రభుత్వము, రాజపత్రములో ప్రచురించిన ఉత్తరువు ద్వారా, చిక్కును తొలగించుటకు అవసరమని లేక ఉపయుక్తమని తమకు తోచునట్టి ఈ చట్టపు నిబంధనలకు అసంగతము కానట్టి నిబంధనలు చేయవచ్చును. అయితే అట్టి ఏ ఉత్తరువును గాని ఈ చట్టము ప్రారంభమైన తేదీ నుండి రెండు సంవత్సరముల కాలావధి ముగిసిన తరువాత చేయరాదు. చిక్కులను తొలగించు అధికారము.

(2) ఈ పరిచ్ఛేదము క్రింద చేసిన ప్రతి ఉత్తరువును, దానిని చేసిన తరువాత వీలైనంత త్వరలో, పార్లమెంటు యొక్క ఉభయ సదనముల సమక్షమున ఉంచవలెను.